ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 03.02.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి, పెట్టుబడులు, సుస్థిర ఆర్థిక ప్రగతికి ఊతం ఇచ్చేలా రూపొందించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

2. తప్పు చేసినప్పుడు ఎంతటి వారైనా విచారణ ఎదుర్కోవలసిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

3. మున్సిపల్ ఎన్నికలు ముగిసన వెంటనే ఇంటి పన్ను పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

4. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు , కార్పోరేషన్లకు జరుగుతున్న ఎన్నికల పర్వంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజుతో ముగుస్తుంది.

**బడ్జెట్ - కిషన్ రెడ్డి**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి, పెట్టుబడులు, సుస్థిర ఆర్థిక ప్రగతికి ఊతం ఇచ్చే విధంగా రూపొందించబడిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గత బడ్జెట్ లతో పోలిస్తే.. సమాజంలోని అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఈ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈరోజు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ... మేధావులు , పరిశోధకులు, అన్ని వర్గాలు మెచ్చుకున్న ఈ బడ్జెట్ ముఖ్యంగా తెలంగాణ సమగ్ర అభివృద్ధికి

చేయూతనిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఫార్మా , రీసెర్చ్, డేటా సెంటర్లు,హైస్పీడ్ రైళ్లకు హబ్ గా రూపు దిద్దుకోనుందని మంత్రి పేర్కొన్నారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని దివాళా తీయించాయని విమర్శించారు. 2047 వికసిత్ భారత్ స్ఫూర్తితో రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు.

బైట్ ... కిషన్ రెడ్డి

పార్టీ జనరల్ సెక్రెటరీ గౌతంరావు, ముఖ్య అధికార ప్రతినిది సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎం

**రేవంత్**

తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు , వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నేరాలు చేసి ప్రశ్నించొద్దంటే ఎలా అని , అక్రమ మార్గాలు ఎంచుకుంటే ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డును సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు తిరస్కరించినా నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవట్లేదని విమర్శించారు. రావి నారాయణరెడ్డి విగ్రహ ఏర్పాటుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

డెస్క్

**బండి సంజయ్**

మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంటి పన్ను పెంచేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. 6 గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండేళ్లలో

మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్‌కు నయాపైసా ఇవ్వలేదని విమర్శించారు. కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి , కబ్జాలతో ప్రజలను దోచుకున్నారని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే వృధా అని అన్నారు. కేంద్రంలో , రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ నిధులు ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు.

డెస్క్

**HYD**

రాష్టంలోని 116 మున్సిపాలిటీలు , 7 కార్పొరేషన్లలోని 2 వేల 996 వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో దాఖలైన నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజు మధ్యాహ్నం 3 గంటలతో గడువు ముగుస్తుంది. ఇప్పటికే మొత్తం 28 వేల 456 నామినేషన్లు దాఖలు కాగా , ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే అధికారులు అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు. ఈనెల 11న పోలింగ్ జరుగుతుంది.

PTC, HYD

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధునీకరించిన ఐ అండ్ పిఆర్ వెబ్‌సైట్‌ను నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రెండేళ్లలోనే తెలంగాణ ప్రజలు కోరిన మార్పు స్పష్టంగా చూపించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. అధికారం చేపట్టినప్పుడు అన్ని రంగాల్లోనూ , ముఖ్యంగా ఆర్థిక రంగంలో పెను సంక్షోభం ఉందని, ప్రస్తుతం సంక్షోభం నుంచి గట్టెక్కుతూ అభివృద్ధి , సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం , విద్య, వైద్యం, గృహనిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల్లో హామీలు

ఇవ్వకపోయినా పలు సంక్షేమ పథకాలు అమలు చేశామని , ఆర్థిక వృద్ధిలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

డెస్క్

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండకు జరుగుతున్న మొదటి కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ఇలాగే కొనసాగేలా ప్రజలు మద్దతు ఇవ్వాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఈరోజు మాట్లాడుతూ...

బైట్... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పిటిసి, నల్లగొండ

**కిషన్ రెడ్డి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో భారత్-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారత్, అమెరికా దేశాల మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరిన సందర్భంగా కేంద్రమంత్రి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. భారతదేశం ప్రపంచ వృద్ధికి ప్రధాన కేంద్రంగా అవతరిస్తోందని , 'మేడ్ ఇన్ ఇండియా 'పై అంతర్జాతీయ స్థాయిలో విశ్వాసం పెరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు.

జీఎస్

**మీనాక్షి నటరాజన్**

ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు రక్షణ కవచంగా పనిచేస్తోందని , ఈ పథకాన్ని బలహీనపరిచే ఏ నిర్ణయమైనా తీవ్ర అన్యాయమేనని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. పేదల చేతికి నేరుగా ఉపాధి అందించే ఈ చట్టాన్ని కుదించడం లేదా నిధులు తగ్గించే ప్రయత్నాలు తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలంలో నిన్న పర్యటించిన మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిన ఈ సమయంలో పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలు , కార్మికుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆమె స్పష్టం చేశారు.

డెస్క్

**ఎంపీ రఘునందస్ రావు**

ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అధ్యక్షుడు శ్రీశైలంతో పాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ ... రఘునందన్ రావు

పిటిసి, ఆసిఫాబాద్

**జీ రామ్ జీ పథకం**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం సంతోషకరమని , రాజన్న సిరిసిల్ల జిల్లా , మల్యాల గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం దినసరి కూలీ దురిశెట్టి రాజకుమార్ ఆకాశవాణితో చెప్పారు...

బైట్ ... దురిశెట్టి రాజకుమార్

పిటిసి, సిరిసిల్ల

**ర్యాలీ..**

సముచిత ఆహార నియమాలు పాటిస్తూ, నిత్యం వ్యాయామం చేస్తే క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చునని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకెల్లి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పోలీసులు , వైద్య సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...

బైట్: శాలినీ షాకెల్లి

పిటిసి, మహబూబాబాద్ జిల్లా

**హరీష్ రావు**

బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత హరీష్ రావు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేసీఆర్‌పై కడుపులో కత్తులు , నోటిలో విషం పెట్టుకున్నారని విమర్శించారు. అమెరికా వెళ్లి హార్వర్డ్‌లో చదువుకున్నా రేవంత్ రెడ్డి మాటల్లో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతిపితనే అని స్పష్టం చేశారు.

డెస్క్

**పులి దాడిలో లేగ దూడ మృతి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పులి భయం రైతులు , పశుపాలకులను వెంటాడుతూనే ఉంది. జిల్లాలోని బసంతాపురం గ్రామ శివారులో కట్కూరి రమేష్ కు చెందిన లేగ దూడను పులి దాడి చేసి చంపిన ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పులి కదలికలపై గస్తీ పెంచారు.

పిటిసి, భువనగిరి

**జనగామ జిల్లా**

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారిక సోషల్ మీడియా ఖాతాలు హాక్ అయ్యాయి. కలెక్టర్ ప్రొఫైల్ తో వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ , ఫేస్ బుక్ తో డూప్లికేట్ అకౌంట్ లు సైబర్ నేరగాళ్ళు తెరిచారు. వీటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

పిటిసి, జనగామ